11

# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 6 ఆగస్టు 2025 | ■ 11 పేజీలు





## రేవంత్ సర్కారుపై తిరుగుబాటు తప్పదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు - లక్షెట్టిపేటలో రైతు సమ్మేళన సభ



విజృంభిస్తున్న..

# విష జ్వరాలు

- విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు
- వైరల్ ఫీవర్, టైఫాయిడ్, డెంగ్యూ, చికున్ గున్యాలతో సతమతం
- ఆస్పత్రులకు పరుగులు తీస్తున్న ప్రజలు
- చికిత్స, మందుల కోసం రూ. వేలల్లో ఖర్చు
- మంచిర్యాల జిల్లాలో డెంగీ ఫియర్
- వానకాలంలో వ్యాధులు ప్రబలకుండా యంత్రాంగం జాగ్రత్తలు
- పరిశుభ్రతపై ఊరూరా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

మంచిర్యాల జిల్లాలో డెంగీ ఫీవర్ భయపడుతున్నది. పట్టణాలు, పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి దోమలు విజృంభిస్తుండగా, రోజు రోజుకూ కేసుల సంఖ్య పెరుగుతున్నది. ఇప్పటి వరకు టీ హబ్‌లో 2 వేలకు పైగా పరీక్షలు నిర్వహించగా, 25 పాజిటివ్ కేసులు వచ్చినట్లు తేలింది. డెంగీ వచ్చిన వారంతా ప్రైవేట్ హాస్పిటళ్లకు పరుగులు పెడుతుండగా, యజమానులు ఇదే అదనుగా భావించి రూ.లక్షలు దండుకుంటున్నట్లు తెలుస్తున్నది. నిన్నమొన్నటి వరకు ప్రతి రోజూ ప్రభుత్వ దవాఖానకు 400 మంది ఓపీ పేషెంట్లు రాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 1000కి పైగా పెరగడం ఆందోళనకు గురిచేస్తున్నది.ఓ వైపు డెంగీ టెన్షన్ పెడుతుంటే.. మరోవైపు సీజనల్ వ్యాధులు విజృంభిస్తూ ఆందోళనకు గురిచేస్తున్నాయి. పల్లెలు, పట్టణాల్లో జ్వరబాధితులు పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసింది. జిల్లా మలేరియా నియంత్రణ అధికారి, మలేరియా నియంత్రణ సహాయ అధికారి, ముగ్గురు సబ్ యూనిట్ ఆఫీసర్లు ఉన్నారు. వీరు ఎప్పటికప్పుడు సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేస్తున్నారు.



10

## గిరిజనులు వర్సెస్ అటవీ అధికారులు

- పోడు భూముల్లో సాగు చేసిన మొక్క జొన్న పంటను అటవీ అధికారులు తొలగించడంపై అడవి బిడ్డల ఆగ్రహం
- అటవీ అధికారులు, గిరిజనులకు మధ్య వాగ్వాదం..
- తమకు న్యాయం చేయాలని డిమాండ్..

11



లింగాపూర్ అటవీ బీట్‌లో గిరిజనులు గతంలో చెట్ల పొదలు తొలిగించి మక్క పంట వేయగా, మంగళవారం అక్కడికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు వాటిని తొలగించారు. దీంతో అడవిబిడ్డలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్ఐ తహసినొద్దీన్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. గిరిజనులకు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా వారు వినిపించుకోలేదు. జన్నారం డీఎఫ్‌వో రామ్మోహన్ అక్కడికి చేరుకొని పోడు భూముల్లో సాగు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



కక్షసాధింపు చర్యలో భాగమే

## కాళేశ్వరం నివేదిక

- మాజీ మంత్రి జోగురామన్న
- కేసులకు భయపడేది లేదన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు
- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎల్ఈడీ స్క్రీన్‌లలో వీక్షించిన నాయకులు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికుట్రలు చేసినా ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. కాళేశ్వరంపై అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తూ, హామీలు అమలు చేయక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కాలయాపనపై మాజీ మంత్రి హరీశ్‌రావు మంగళవారం నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ వీక్షించారు.




3

ఐడియా అదిరింది..

## బండికి బ్రేక్ పడింది

- అక్కడ కటౌట్ చూస్తే.. వాహనాల వేగం తగ్గాల్సిందే..
- రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం సరికొత్త ఆలోచన
- హాట్ స్పాట్‌ల వద్ద పోలీస్ వాహనం, కానిస్టేబుల్ కటౌట్ ఏర్పాటు
- రోడ్డు ప్రమాదాల నివారణకు ఆదిలాబాద్‌ఎస్పీ అఖిల్ మహాజన్ చర్యలు

వాహనదారుల వేగానికి కళ్లెం వేసేలా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. జిల్లాలోని జాతీయ రహదారిపై వాహన వేగాన్ని నియంత్రిస్తూ, ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం వినూత్న రీతిలో చర్యలు చేపట్టింది. జాతీయ రహదారి - 44పై నిత్యం ప్రమాదాలు జరుగుతున్న 2 హాట్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ వేగ నియంత్రణ కోసం ప్రత్యేకంగా డయల్ 100 వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్ కటౌట్‌లను ఏర్పాటు చేసి వాహనదారులు వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా కృషి చేస్తున్నారు.

ప్రజలకు మెరుగైన

## వైద్యం అందించాలి



- వైద్యులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..
- చించోలి (బి) పల్లె దవాఖానను తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - 4లో

జాడి పుష్ప దంపతులు లొంగిపోతే..

## పూర్తి సహకారం అందిస్తాం

- పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బంది ఉండదు
- మావో నేతలు జాడి పుష్ప, వెంకటి కుటుంబ సభ్యులను కలిసిన బెల్లంపల్లి రూరల్ సీఐ హాలో హనూక్



వివరాలు 11లో



### భీమిని, కన్నెపల్లి మండలాల్లో

# కలెక్టర్ సుడిగాలి పర్యటన

- ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి
- ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**భీమిని/కన్నెపల్లి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి నియోజకవర్గంలోని భీమిని, కన్నెపల్లి మండలాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సుడిగాలి పర్యటన చేశారు. భీమిని మండలంలో పర్యటించి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో గంగా మోహన్‌తో కలిసి సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. అనంతరం మల్లిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సందర్శించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లను నిర్మించుకోవాలని, ఇండ్లకు సంబంధించిన బిల్లులను త్వరలోనే మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణ సక్రమంగా లేనందున స్థానిక పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. శుభ్రమైన త్రాగు నీటిని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలన్ని కలెక్టర్ సందర్శించి అక్కడి వసతులను తెలుసుకున్నారు.



విద్యార్థినిలకు అందించే మధ్యాహ్న భోజనంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రతను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.



విద్యార్థినీలకు అర్థమయ్యే రీతిలో బోధన సాగించాలని, చదువులో వెనకబడ్డ వారిపై ప్రత్యేకమైన దృష్టి నిలపాలని కోరారు. అనంతరం కన్నెపల్లి మండలంలో చేపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులని ఆయన పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డితో కలిసి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అక్కడ విద్యార్థినిలకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. సకాలంలో మెనూ ప్రకారం పోషక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. పదవ తరగతి విద్యార్థినీలను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

# ఆదిలాబాద్‌లో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన






### 296 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు

**ఆదిలాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని మంగళవారం నిర్వహించిన మెగాజాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాలో మొత్తం 3,580 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 396 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్టు అయ్యారు కాగా, 296 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్, జిల్లా ఉపాధికల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఈ జాబ్ మేళా ద్వారా పెద్ద సంఖ్యలో యువతికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. జాబ్ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 34 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. విద్యార్హత కలిగిన అభ్యర్థుల కోసం టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయి. కంపెనీలు అభ్యర్థుల తగిన వెరిఫికేషన్ అనంతరం అర్హులను ఎంపిక చేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఇదే తరహాలో మరిన్ని అవకాశాలను జిల్లాలో యువతకు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఉపాధికల్పన అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ సీవీయన్ రాజు, ఇంటర్మీడియెట్ అధికారి గణేష్, యువతి, యువకులు పాల్గొన్నారు.



### గడ్డెన్నవాగు ప్రాజెక్ట్ నుండి

# నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

**ముథోల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలువ ద్వారా సాగు నీటిని మంగళవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండక పోయినప్పటికీ ప్రస్తుతం వరి నాట్ల సమయం కావడంతో రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని నీటిని విడుదల చేశామన్నారు. కుంసర, కామోల్, పుస్పూర్ లతో పాటు పలు గ్రామాల రైతులకు నీటి విడుదల వల్ల ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులు చెరువులు నిండి పంటలు పండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఈఈ అనిల్, మాజీ ఎంపీపీ రజాక్, సీనియర్ నాయకులు సొలంకి భీమ్ రావ్ పటేల్, పీఏసీఎస్ డైరెక్టర్ వడ్నపు శ్రీనివాస్, బీజేపీ పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ జిల్లా వీహెచ్‌పీ

# అధ్యక్షుడిగా పార్థసారథి

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**



నిర్మల్‌లలో జరిగిన జిల్లా విశ్వ హిందూ పరిషత్ సమావేశంలో పార్థసారథిని నగర విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులుగా ప్రటించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు గుట్టలు తెలిపారు. ఇదివరకు నగర అధ్యక్షులుగా తపనిచేసిన రవికి జిల్లా ఉపాధ్యక్షులుగా, ఆనంద్ జిల్లా సత్సంగ్ ప్రముఖ్‌గా కృపాల్‌ను కోశాధికారిగా, నరేందర్‌ను కార్యదర్శి, నరేందర్ సహా కార్యదర్శిగా, రమేష్‌ను సహా కార్యదర్శిగా, అనిల్, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

### అక్రమంగా డీజిల్ నిల్వ

# చేయడంపై 6ఎ కేసు నమోదు

**మంచిర్యాల, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. మంగళవారం తనిఖీలలో భాగంగా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం పరిధిలోని రొమ్మిపూర్ ఆమ్లెట్ గ్రామంలో సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేసిన మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డీజిల్ బంక్ పై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డీజిల్ బంక్ వారు ఫామ్ - బి అనుమతి లేకుండా అక్రమంగా 8 వేల 141 లీటర్ల డీజిల్ ట్యాంకులలో నిలువ చేశారని,



తెలంగాణ పెట్రోలియం ప్రోడక్ట్ 2016 ప్రకారం ఎవరైనా 2 వేల 500 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్ నిల్వ చేసుకున్నవారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి లైసెన్స్ లేకుండా డీజిల్ నిల్వ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీ దినోత్సవాన్ని

# విజయవంతం చేయండి



**ఇచ్చోడ, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదివాసి నాయకులు పిలుపునిచ్చారు. ఇచ్చోడ ఆదివాసి భవన్‌లో మంగళవారం వారు మాట్లాడారు. ప్రతి గూడెంలో జెండాలు ఆవిష్కరించాలన్నారు. అనంతరం ర్యాలీ, సభకు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నేతలు నాగేశ్, శంభు, మహేందర్ పాల్గొన్నారు.

### కలెక్టరేట్ ఎదుట

# ఉపాధ్యాయుల ధర్నా

**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట యుఎస్ పీసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ఉపాధ్యాయుల సమస్య మాత్రం పరిష్కరించడం లేదని వాపోయారు. ఉపాధ్యాయుల పై చిన్నచూపు వద్దని, జీవో 317 సవరించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కల్పించడంతో సీపీఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం యుఎస్ పీసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ 23న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించినట్లు చెప్పారు.






# ఐడియా అదిరింది.. బండికి బ్రేక్ పడింది

- కటౌట్ చూస్తూ - బ్రేకులు వేస్తూ...
- ప్రమాదాల నివారణకు సరికొత్త ఆలోచన
- జాతీయ రహదారిపై హాట్ స్పాట్స్ వద్ద పోలీసు వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో కటౌట్ ఏర్పాటు
- గుడిహత్నూర్ మండలం మేకల గండి, నేరేడిగొండ మండలం బంధం ఎక్స్ రోడ్డు వద్ద పోలీసు వాహనం, కానిస్టేబుల్ కటౌట్ల ఏర్పాటు..
- వేగ నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లాలో రెండు చోట్ల పోలీసు కటౌట్లు ఏర్పాటు.
- పోలీసు ఉంటే వాహనానికి బ్రేకులు వేసినట్టే, ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లే
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో జాతీయ రహదారిపై వేగ నియంత్రణ చేస్తూ ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దూరదృష్టి, అద్భుతమైన ఆలోచనతో జిల్లాలో నూతనంగా జాతీయ రహదారి- 44 పై ప్రమాదాల నివారణకు అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్న హాట్స్పాట్లను గుర్తించి అక్కడ వేగ నియంత్రణ కోసం ప్రత్యేకంగా డయల్ 100 వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో కూడిన కటౌట్ లను ఏర్పాటుచేసి ప్రజలు వాహనదారులు వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. జిల్లాలో ప్రమాదాల ద్వారా ప్రాణ నష్టం పూర్తిగా నిర్మూలించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆలోచనతో జిల్లాలో గుడిహత్నూర్ మేకల గండి వద్ద, నేరడిగొండ మండలం బంధం ఎక్స్ రోడ్డు వద్ద రెండు చోట్ల పోలీసు వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్ కనిపించే విధంగా కటౌట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనం పోలీసులు ఉంటేనే వాహనదారులు ప్రజలు సరైన ట్రాఫిక్ నియమ నిబంధనలు వేగ నియంత్రణ చేస్తూ ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని తెలిపారు. వాహనదారులకు స్వీయ వేగ నియంత్రణ లేకపోవడం ద్వారా గత రెండు సంవత్సరాలలో ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలను గుర్తించి ప్రాణనష్టాన్ని అరికట్టడానికి ప్రత్యేకంగా కటౌట్లను చేయించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు పోలీసులను చూసి బ్రేకులు వేస్తూ వేగ నియంత్రణ చేస్తూ హెల్మెట్ ధరిస్తూ ఉండటం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణకై జిల్లా పోలీసు యంత్రాంగం వినూత్న రీతిలో సేవలందిస్తూ తమదైన శైలిలో జిల్లా ప్రజలకు చేరువవుతున్నదని తెలిపారు. ఇదిలా ఉండగా ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ తీసుకున్న వినూత్నమైన ఆలోచన వాహనదారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వేగంగా వచ్చే వారు పోలీసు వాహనాన్ని చూసి నెమ్మదిగా వాహనాలను నడుపుతున్నారు.



### ఉత్తమ ఫలితాలు సాధించడం

## అభినందనీయం

**జన్నారం, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కిష్టాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఉత్తమ 10 ఫలితాలు సాధించడం జిల్లాకే గర్వకారణమని మంచిర్యాల జిల్లా డిఈఓ యాదయ్య అన్నారు. మంగళవారం మండలంలోని జెడ్పీఎస్ఎస్ కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుల పరీక్షలు ప్రగతిపై ఉన్నత లక్ష్యాలను ఏరకంగా చేరుకోవాలని సూచించారు. 10 తరగతి లో డిజిటల్ తరగతులను బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. పాఠశాలలో వన మహోత్సవము లో భాగంగా పాఠశాలలో మొక్క ను నాటారు. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో సాధించిన ఎస్ఎస్సి ఫలితాలు ఎన్.ఎంఎంఎస్ ఫలితాలు బాసర ట్రిపుల్ ఐటీలో 7 గురు విద్యార్థులు సీట్లు సాధించిడం పట్ల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, జిల్లా సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు కమలాకర్ పాల్గొన్నారు.

# పిల్లలకు తల్లిపాలు అమృతతుల్యం



**బెల్లంపల్లి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి టీచర్లు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ బస్తి 2 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంటి బిడ్డల తల్లుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి బిడ్డకి తల్లిపాలు అందించాలని కోరారు. తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఉంటుందని, మొదటగా ముర్రుపాలు పట్టించవలసిన ఆవశ్యకతను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మావతి, స్వరూప, విజయలక్ష్మి, కనకతార, భారతి, రాజేశ్వరి, ఆయాలు సునీత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని టేకులబస్తీ 1 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.

# విద్యార్థులకు చేరువలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు



**మంచిర్యాల, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు చేరువలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మరమ్మత్తులు అవసరం కలిగిన పాఠశాల భవనాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రామ్ నగర్ లో గతంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమైనందున, స్థానిక విద్యార్థులకు విద్యను అందించేందుకు నూతనంగా పాఠశాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు

## ఏర్పాట్లు పూర్తి చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులకు ఆహ్వానాలు పంపించాలని సూచించారు. సీటింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండాలని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా దేశభక్తి ప్రతిఫలించాల్సిందిగా సూచించారు. వేదిక వద్ద త్రాగునీరు, పండ్లు, ఫలహారాలు విద్యార్థులకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ముందుగా పరిశీలించి మైదానం చదును, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, వేదిక అలంకరణ వంటి అంశాల్లో లోపాలు లేకుండా చూడాలని మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేదికను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. అలాగే వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేలా శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర వైద్య సిబ్బంది, మందులు, అగ్నిమాపక బృందం అందుబాటులో ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రవెల్లి గ్రామంలో పోలీసుల తనిఖీలు

### అనుమతి లేని పలు వాహనాలు సీజ్
### 10 లీటర్ల నాటు సారా స్వాధీనం

**బెల్లంపల్లి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో మంగళవారం ఉదయం బెల్లంపల్లి రూరల్ సిఐ హనూక్ ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో తనిఖీలను నిర్వహించి ఎలాంటి పత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలు, 14 ఆటోలు, ఒక ట్రాలీని పట్టుకొని సీజ్ చేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన చిలుముల మల్లేశ్వరి ఇంట్లో నిర్వహించిన 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ హనూక్ గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక



కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. నేరాల వైపు అడుగులు వేయొద్దని కోరారు. మహిళల చట్టాలు, ఎస్సీ ఎస్టీ కేసులు, ఫోక్సో నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా వాటికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి

## చించోలి (బి) పల్లె దవాఖానను తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**సారంగాపూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామంలో ప్రభుత్వ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ గది, మందుల నిల్వ గది, ఇంజెక్షన్ల గదిని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై అధికారులతో సమీక్షించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే రోగుల వివరాలు, మందుల వినియోగం, నిల్వలు, టీకాలు తదితర వివరాలన్నీ రిజిస్టర్లలో నమోదు చేయాలనీ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో రోగుల సంఖ్య పెరగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను ముందుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది పూర్తి అంకితభావంతో రోగులకు సేవలు అందించాలనీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ప్రైవేటు స్థాయిలో వైద్యం అందుతోందన్న నమ్మకం ప్రజల్లో పెరగాలన్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులు, ఇంజెక్షన్లు, సెలైన్‌లను పరిశీలించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సే ఉత్తమమని ప్రజలకు వివరించారు. ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక




దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, వైద్యాధికారి సౌమ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నానో యూరియాపై అవగాహన

**మందమర్రి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
రైతులు నానో యూరియా ఎరువులను వాడటం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగు పడుతుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు భానోత్ ప్రసాద్ అన్నారు. మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం వ్యవసాయ శాఖ, ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్స్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ సంయుక్తంగా పత్తి క్షేత్రాలలో నానో యూరియా, డీఏపి ఎరువుల పిచికారిపై రైతులకు డ్రోన్ పరికరంతో క్షేత్ర ప్రదర్శన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు నానో యూరియా, నానో డీఏపి ఎరువుల వినియోగంతో వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి, నాణ్యతను మెరుగు పరుస్తుందని, గాలి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. నానో ఎరువులను బయోస్టిమ్యులెంట్స్, ఇతర వ్యవసాయ రసాయనాలతో కలపవచ్చని, నానో డీఏపి ద్రావణం తో విత్తన శుద్ధి వల్ల మెరుగైన అంకురోత్పత్తికి, విస్తృతమైన వేరు పెరుగు దలకు దారి తీస్తుందని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తుందని, ఎరువులను నిల్వ చేయడం, రవాణా చేయడం సులభమవుతుందన్నారు.




## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



**బెల్లంపల్లి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి కన్నాల రైతువేదికలో వ్యవసాయం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సాహిస్తూ రైతులకు సబ్సిడీపై మొక్కలు అందిస్తుందన్నారు. నాలుగు సంవత్సరాల వరకూ నిర్వహన ఖర్చులకింద నగదు ప్రోత్సహిం అందుస్తుందని తెలిపారు. రైతులకు 90% రాయితీ ఉందని, రైతులకు 80% రాయితీ ఉందని, రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ తిరుపతి, గురజాల ఏఈఓ శ్రీను, మాట్రిక్స్ ఫీల్డ్ ఆఫీసర్ హర్షవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని 'భోజన' కార్మికులు సమ్మె నోటీసు

**తాండూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాండూర్ ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బందికి కార్మికులు సమ్మె నోటీసును అందజేశారు. సమస్యలపై ఈ నెల 6 న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాకు ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం వంటలు బంద్ చేసి వెళున్న దృష్ట్యా మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం సీఐటీయూ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. ఏడు నెలలుగా కోడిగుడ్ల బిల్లులు, వంట బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం గుడ్లకు ఇచ్చే బడ్జెట్‌కు రెండు గుడ్లు కూడా రావు. పైగా మూడు కోడిగుడ్లు పెట్టాలని అధికారులు స్కూల్ సిబ్బంది



ఒత్తిడి తెస్తున్నారు. పెట్టిన వాటికే ఏడు నెలల నుండి బిల్లులు పెండింగ్‌లో ఉంటే కార్మికులు ఎంతకాలం అప్పులు చేసి పెడతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రామగిరి వరలక్ష్మి, అక్కపెల్లి కమల, ఉరడి సరిత పాల్గొన్నారు.



## మత్స్యకారులకు అవగాహన

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మత్స్యకారుల ఆదాయం పెంచే లక్ష్యంతో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనకాపూర్, అబ్దుల్లాపూర్ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, మత్స్యకార సంఘాలకు చెరువుల అభివృద్ధికి రుణాలు, మహిళలకు మత్స్య వ్యవసాయానికి ఆర్థిక సాయం. వెసెల్స్, వలలు, ట్రాలర్ల కోసం బ్యాంకు రుణాలు తదితర అంశాలపై ఎల్‌డిఎం అవగాహాన కల్పించారు. ప్రైవేట్ వడ్డీదారుల వద్దకు వెళ్లకుండా బ్యాంకుల నుండి రుణాలు పొందాలని ఆయన కోరారు.

## నిర్మల్ బస్టాండ్‌లో రాఖీ కౌంటర్

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
దూర ప్రాంతాలకు సోదరులకు రాఖీ కట్టడానికి వెళ్లలేని సోదరీమణుల కొరకు నిర్మల్ బస్టాండ్‌లో ఆర్టీసీ ప్రత్యేక రాఖీ కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. సోమవారం స్థానిక బస్టాండ్‌లో రాఖీలు పంపే కౌంటర్లు ప్రారంభించారు. కార్గో ద్వారా రాఖీలు పంపడానికి ఈ సౌకర్యం కలిపిస్తున్నట్లు డిపోమేనేజర్ తెలిపారు. ఈ కౌంటర్ దగ్గరకు వచ్చి బుక్ చేసినచో మీ రాఖీలు వేగంగా భద్రంగా చెర వేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కిషోర్, స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి, కంట్రోలర్లు పి.ఆర్.గోపాల్, గజపతి తదితరులు ఉన్నారు.




# జన్నారంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ సామాజిక తనిఖీ

**జన్నారం, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 15 విడిత మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంకు సంబందించి సామాజికి తనిఖీ ప్రజావేదికను మంగళవారం ఎంపీడీవో ఉమార్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు డీఆర్డీఏ పీడీ కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2024 జనవరి నుండి 2025 మార్చి వరకు 442 రకాల పనులను చేపట్టడం జరిగిదని ఇందులో కూలీల వేతనాల కోసం రూ.72998148 చెల్లించగా మెటీరియల్ పేమెంట్ క్రింద రూ.11724629 ఖర్చు చేశారని మొత్తం ఖర్చు రూ.84722777 లని ఎస్ ఆర్ పీలు రవి, సాయిలు తెలిపారు. అదే విధంగా 195 పీఆర్ వర్క్సతో పాటు సీసీ రోడ్లు చేపట్టం జరిగిందని ఇందులో కూలీల వేతనాలకు రూ.64976 చెల్లించగా మెటీరియల్ పేమెంట్‌కు రూ.55 886462 ఖర్చు చేయడం జరిగిందని వీటికి మొత్తం రూ.55951438 ఖర్చు పెట్టడం జరిగిందని సభలో తెలిపారు. ఈ పనులకు సంబంధించి గత ఐదు రోజులుగా తనిఖీ బృందం 29 గ్రామపంచాయితీల్లో కూలీల నేరుగా



కలిసి వారికి అందిన వేతనాలను పరిశీలించడమే గాకుండా ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులను పరిశీలించి ప్రజా వేదికలో వెల్లడించారు. మండలంలోని లింగయ్యపల్లే, మురిమడుగు, బాదంపెల్లి, లోతొర్రే, ధర్మారం, మొర్రిగూడ, చింతగూడ, ఇందన్ పల్లి, రోటిగూడ, తిమ్మాపూర్, హస్టల్ తండా లో మొత్తం 11 గ్రామపంచాయితీల్లో రూ.13 వేల వరకు అక్రమాలు జరిగియాని సభలో తెలిపారు. రేండ్లగూడ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పక్షపాతంగావ్యవహరిస్తున్నారని పాత షెడ్డుకు బిల్లులు చెల్లించారని ఆయన పై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన దాముక కరుణాకర్, సుధాకర్ లు పీడీకి ఫిర్యాదు చేశారు. అనంతరం డీఆర్డీఏ పీడీ కిషన్ మాట్లాడుతూ ఉపాధి హామీపథకం నిరుపేదల కోసం ప్రవేశ పెట్టిందని అర్హులైన పేదలందరికి పనులు కల్పించాలని ఎద్దైన అక్రమాలకు పాల్పపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రేండ్లగూడ లో జరిగిన పనులను మరోసారి పరిశీలించి అవకతవకలకు పాల్పపడినట్లు విచారణలో తెలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. 11 గ్రామపంచాయితీల్లో రూ.13 వేలు అక్రమాలు జరిగినట్లు గుర్తించడం జరిగిందని వీటిని అక్రమాలకు పాల్పపడ్డ ఎఫ్ఎ ల నుండి వెంటనే రికవరి చేయాలని ఈజీఎస్ ఆఫీసర్లను అదేశించారు. ఈ కార్యక్రమంలోస్టేట్ టెక్నికల్ మెంబర్ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారయణ పాల్గొన్నారు.



### గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థుల

# సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, విద్యా సంస్థలలో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యత గల నివాస వాతావరణాన్ని కల్పించేందుకు పర్యవేక్షక అధికారులను నియమించి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, వసతి గృహాల పర్యవేక్షక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం గిరిజన సంక్షేమ పాఠశాలలు, విద్యా సంస్థలలో సురక్షితమైన నివాస వాతావరణాన్ని కల్పించేందుకు నియమించబడిన గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, వసతి గృహాల పర్యవేక్షక అధికారులు తమ పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి విద్యార్థుల శ్రేయస్సు నిర్ధారించుకోవాలని, మార్గదర్శకాలను పాటించి వారాంతపు తనిఖీ నివేదికను సమర్పించాలని తెలిపారు. ఆయా పాఠశాలలలో తరగతి గదులు, వసతి గృహాలు, పారిశుధ్యం, భోజనం నాణ్యత అంశాలను పరిశీలించాలని, పరిసర ప్రాంతాలలో క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు, తరగతి గదులలో సరైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, నీటి ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరచాలని, ఆర్.ఓ. ప్లాంట్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మూత్రశాలలు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వంటశాలలో నిత్యవసరాలను క్రమ పద్ధతిలో భద్రపరచాలని, విద్యుత్ లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. వంట చేసేవారు శుభ్రత పాటించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఆహారం వడ్డించే ముందు ఉపాధ్యాయులు, ఆహార భద్రత కమిటీ సభ్యులు అట్టి ఆహారాన్ని రుచి చూడాలని, రికార్డు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినుల కార్యకలాపాలను మహిళలు మాత్రమే పర్యవేక్షించాలని, వసతి గృహాలలో బాలికల పర్యవేక్షణ కొరకు మహిళా సంక్షేమ అధికారులను నియమించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కనీసం నెలకు ఒకసారి వసతి గృహాన్ని సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**కుభీర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. 'మత్తుకు యువత జీవితం-చిత్తు కాకూడదు' అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సోషల్ వర్కర్లు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సిగరెట్, గుట్కా, గంజాయి, బీడీ, కోకయిన్ వంటి డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. వ్యసనాలకు యువత ఆకర్షితులైతే, శారీరక, మానసిక రుగ్మతలకు గురికావాల్సి వస్తుందన్నారు. వీటి బారిన పడితే అనారోగ్యానికి గురై జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, తల్లిదండ్రులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం సట్ల గంగాధర్, కుభీర్ మండల విద్యా కమిటీ మాజీ సభ్యులు నాగేష్, తదితరులు వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్లు పండరి, లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రిశక్తి అష్టలక్ష్మి ఆలయంలో గాజుల మహోత్సవం

**మందమర్రి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని బురదగూడెం త్రిశక్తి అష్టలక్ష్మి, కామాఖ్యదేవి మహంకాళి దేవాలయంలో అమ్మవారికి గాజుల మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో నిర్వహించిన గాజుల మహోత్సవంలో పట్టణానికి చెందిన మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూలు, గాజులు సమర్పించి, కుంకుమ పూజ, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ... శ్రావణ మాసం ఏకాదశిని పురస్కరించుకొని మహిళలు గాజుల మహోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. కుంకుమార్చన సౌభాగ్య వృద్ధికై, ఆయువు ఆరోగ్యాలు అందరికి ప్రసాదించాలని గాజుల మహోత్సవం పూజలు నిర్వహించినట్లు వివరించారు. పూజల వలన సకల అష్టైశ్వ ర్యాలు, ఆయురారోగ్యాలు కలిగి ఉంటారన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి గాజుల పూజ మహోత్సవంలో



పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. పూజా కార్యక్రమాల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం చేపట్టారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**మందమర్రి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా నిలుస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని 10 వ వార్డుకు చెందిన శనిగారపు రాములు కు మంజూరైన 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందచేశారు. నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ



పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ్ధంలో జిల్లా నాయ కులు పైడిమల్ల నర్సింగ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజని, సీనియర్ నాయకులు బండి శంకర్ గౌడ్,10వ వార్డ్ బాధ్యులు ఎండి జలీల్ పాల్గొన్నారు.



### ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు

## సౌకర్యాలు కల్పించాలి

**బాలశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి**
**నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాసంస్థలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రావాలని, విద్యార్థుల హాజరును వందశాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని జెడ్పీ పాఠశాలల్లో బాలశక్తి కార్యక్రమం ప్రారంభించామని, దీనిని విజయవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. వచ్చే వారం నుండి గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులను ఇప్పటి నుంచే బోర్డు పరీక్షల కోసం ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యంగా అందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీఈవో రామారావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**బెజ్జూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనం నందు మంగళవారం మండల సార్ మెడి కొడప శంకర్ అధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసులకు ప్రత్యేకమైన రోజు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజు బెజ్జూర్ మండల కేంద్రంలో ఉన్న ఆదివాసీ తెగలు కోయ, కొలవార్, పర్ధాన్ ప్రజలందరూ తమ గ్రామాలలో ఘనంగా నిర్వహించి. అనంతరం బెజ్జూర్ మండల కేంద్రంలో భారీ ఎత్తున నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో తరలి వచ్చి పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటూ పాటిస్తూ ప్రపంచానికి చాటి చెబుతూ, ఆదివాసులు ఐక్యమత్యంతో ఉంటూ తమ హక్కులను కాపాడుకుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందోర్ సుధాకర్, రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు కొడప విశ్వేశ్వర్ రావు, మరియు బృందం, గోండ్ వాన పంచాయతీ రాయి సెంటర్ జిల్లా మెడి కుర్సింగ మోతిరంబృందం, బెజ్జూర్ మరియు పెంచికల్ పెట్ సార్ మెడిలు, కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్రం భక్కయ కొలవార్ సంఘు నాయకులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, మహిళ సంఘం అధ్యక్షురాలు అమృత, తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసీ మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ బాధితులకు భరోసా కల్పిస్తాం



**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

అట్రాసిటీ బాదితులకు తక్షణమే నష్ట పరిహారం అందించి భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి నెలా 30వ తేదీన ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామవని అన్నారు. అట్రాసిటీ చట్టాలపై అవగహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటివరకు 21 కేసులు నమోదయ్యాయని తెలిపారు. బాధితులకు నష్ట పరిహారం అందించి కేసులు నమోదైన వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. అట్రాసిటీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేసులు నమోదైన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వకూడదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావే శంలో సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఏఎస్పీ చిత్తరంజన్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, అట్రాసిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### ప్రజలను మోసం చేస్తున్న
## ఆసుపత్రిపై చర్య తీసుకోవాలి

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో సంతానం లేక ఇబ్బందులు పడుతున్న దంపతుల అవసరాలను ఆసరాగా తీసుకుని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు చికిత్సల పేరుతో మోసం చేస్తున్నాయని వారిపై చర్య తీసుకోవాలని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారులను కలిసి సంతాన సౌఫల్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై ఫిర్యాదు చేశారు. పరీక్షల పేరుతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున వైద్య ఫీజులు చేస్తున్నారని ఇబ్బందులను పాటించడం లేదని వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఏవోకు వినతిపత్రం అందించారు.

### కాలనీవాసుల దాహార్తి
## తీర్చిన మాజీ కౌన్సిలర్



**ఖానాపూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

పదవీకాలం ముగిసిన కాలనీవాసుల కష్టాలు తీరుస్తున్న తాజా మాజీ కౌన్సిలర్ ఉదంతం ఇది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలోని ఐదవ వార్డు కౌన్సిలర్ పరిమి సురేష్ అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టాలను పంచుకుంటూ సొంత ఖర్చులతో దాహార్తి తీర్చి తాగు నీటిని అందించాడు. ఐదవ వార్డులోని కరీం కాలనీలో మంచినీటి ఎద్దడి సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సొంత డబ్బులతో నూతన మోటార్, పైపులైన్ విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి సమస్యను తీర్చారు. మంగళవారం మోటార్ ద్వారా బోర్‌లోని నీటిని కాలనీవాసులకు అందించారు.

### అంగన్వాడి కేంద్రాల
## నిర్వహణపై దృష్టి సారించాలి

**బోథ్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పని తీరుపై అధికారులు దృష్టి సారించాలని సీపీఐ మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నాయకులు మంగళవారం ఐసిడిఎస్ అధికారికి ప్రతిపత్రం అందించారు. అంగన్వాడీలలో చాలా సమస్యలు పేరుకుపోయాయన్నారు. గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడి సెంటర్స్ టైమింగ్స్ పాటించాలని, గర్భిణి స్త్రీలకు మంత నుంచి పోషికాహారం అందించాలన్నారు. ఆన్లైన్ అవ్వడం లేదనే సాకుతో గర్భిణీ స్త్రీలకు గుడ్లు, పాలు ఇవ్వడం లేదని, దానిపై చర్యలు చేపట్టాలన్నారు. తదితరు డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ అధ్యక్షుడు కార్తీక్, మున్సిప్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాం వద్ద పకడ్బందీ రక్షణ చర్యలు



**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద నిరంతరం పటిష్టమైన రక్షణ చర్యలు అమలు చేస్తున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాం వద్ద రక్షణ చర్యలను మంగళవారం పరిశీలించారు. ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి నిత్యం పహరా కాచేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గోదాము చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు శ్యాంలాల్, ముసావీర్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జైనూర్ ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది నియమించాలి



**కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన మార్కెట్ కమిటీ చైర్మెన్ విశ్వనాథ్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

**జైనూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఆరోగ్య కేంద్ర పరిధిలోని నాలుగు మండలాల ప్రజలు వైద్యం కోసం ఇక్కడికే వస్తున్నప్పటికీ, అరకొర సిబ్బందితోనే పీహెచ్సీ నడుస్తోంది. ఇందున వల్ల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అలాగే, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ వంటి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఒకే డాక్టర్‌తో వైద్యం కొనసాగించడం సాధ్యపడడం లేదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఎంతో అన్యాయమని అన్నారు. జైనూర్ ఆరోగ్య కేంద్రంలో అవసరమైన వైద్య సిబ్బందిని అత్యవసరంగా నియమించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# యూరియా కొరత లేకుండా చర్యలు



**బెజ్జూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని చెప్పారు. అదే విధంగా రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారికి సూచించారు. ఎక్కువగా నానో యూరియా వాడకాన్ని రైతులు పెంచాలని దీంతో భూములు సారవంతంగా మారుతాయని అన్నారు. మొదటి దపాలో యూరియా వేసి రెండో దపాలో నానో యూరియాను మొక్కల మీద పిచికారి చేసినట్లయితే ఆకులు రసాన్ని పీల్చుకొని మొక్కకు బలాన్ని ఇస్తాయన్నారు. రైతులు సొసైటీలో యూరియా సక్రమంగా పంపిణీ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. రైతులకు కొరత లేకుండా ఇవ్వాలని, అవసరమైన మేరకు ఇండెంట్ పంపించాలని సొసైటీ అధికారులకు సూచించారు. అంతే కాకుండా యూరియా వాడకాన్ని రైతులు తగ్గించి నానో యూరియా వాడకాన్ని పెంచాలని సూచించారు. ఆయన వెంట టెక్రికల్ ఏడీఏ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఈవోలు మీనా, మారుతి, శ్రీదర్, కార్యదర్శి సత్యనారాయణగౌడ్ ఉన్నారు.



## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఉఫాద్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ రాష్ట్ర నాయకులు చరణ్‌దాస్, వైద్య శాంతి కుమారి, సామ్యూల్ మాట్లాడారు. ప్రభుత్వం పీఆర్‌సీని ప్రకటించి అమలు చేయాలని కోరారు. పెండిగ్ డీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారి వారి స్వంత జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25ను సవరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు హన్మంతరావు, గంగారాం, సమతకుమారి, హరీష్, ఉషన్న, హేమంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్‌లను పరిశీలించారు. విద్యార్థలకు కట్టెల పొయ్యిపై మధ్యాహ్న భోజనం వండడాన్ని గమనించారు. ఏడో తరగతి గదిని సందర్శించి విద్యార్థులను గణితం సబ్జెక్టులో పలు ప్రశ్నలు అడగడంతో పాటు బోర్డుపై జవాబులు చేయించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఉదయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సన్మానించిన శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**

సంపూర్ణత అభియాన్‌లో ఉత్తమ సేవలందించిన ఆసిఫాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పురస్కారం స్వీకరించారు. మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి శ్యామ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి కలెక్టర్‌ను సన్మానించారు.





## రూ.2 లక్షల ఎల్ఓసి అందజేత

**కాగజ్‌నగర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో చింతలమానేపల్లి మండల కేంద్రానికి చెందిన శనిగరపు కమల గారికి హైదరాబాద్ లోని ప్రఖ్యాత నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు చొరవ తీసుకుని మంజూరు చేయించారు. దానికి సంబంధించిన ఎల్ఓసి లెటర్‌ను సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పేషంట్ కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేయడం జరిగింది.

### ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## ఉచిత కంటి వైద్య శిబిరం



**కాగజ్‌నగర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 30 మందిని పరీక్షించగా అందులో 11 గురికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సిర్పూర్ శాసనసభ్యులు,ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న
## ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రెబ్బెన మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం జరిగిందని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్, ఏఎన్ఎంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆధ్వర్యంలో విద్యార్థులకు మినరల్ వాటర్ అందించడం లేదని పౌష్టికాహారం అందించడంలోనూ నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆశ్రమ, గురుకుల పాఠశాలల పర్యవేక్షణ కొరవడిందని విమర్శించారు.

# కక్షసాధింపు చర్యలో భాగమే కాళేశ్వరం నివేదిక



### మాజీ మంత్రి జోగురామన్న పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను వీక్షించిన బీఆర్ఎస్ నాయకులు
### జోష్ నింపిన మాజీ మంత్రి హరీష్ ప్రసంగం

**ఆదిలాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికుట్రలు చేసినా ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న అన్నారు. కాళేశ్వరంపై అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తూ, ఇచ్చిన హామీలు అమలు చేయక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కాలయాపనపై మాజీ మంత్రి హరీశ్‌రావు మీడియా ద్వారా మంగళవారం హైదరాబాద్ కేంద్ర, కార్యాలయ తెలంగాణ నుంచి నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జోగురామన్న వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో హరీశ్‌రావు కుండబద్ధలు కొట్టారన్నారు. 60ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క పనికూడా పూర్తిచేయలేదన్నారు. కేసీఆర్ కేవలం మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి చరిత్రలో నిలిచారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని
## ఉపాధ్యాయుల ధర్నా

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలని పాఠశాలను బలోపేతం చేయాలని విద్యాశాఖ ఖాళీలను భర్తీ చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



అనంతరం ఏవో ప్రభాకర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు విజయకుమార్ శంకర్ అశోక్ రాజేష్ నాయక్ వెంకట్రావు నాయక్ గజేందర్ బలరాం లింగన్న సాజిత్ షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

# సమస్యలు వెంటనే పరిష్కరించాలి



## మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా

**మంచిర్యాల, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట కమిటీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకు లు మాట్లాడుతూ అన్ని యాజమాన్యాల్లోని అన్ని క్యాడర్ల బదిలీలు..పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలని, జీహెచ్ఎం, ఎస్ఏ, పీఎస్‌హెచ్ఎం ఖాళీలను పదోన్నతు ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో-25ను సవరించాలని, ప్రతిపాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉం డాలని, 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్ ఉండాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌కు ఆప్షన్ ఇవ్వాలని, పీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించి, డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవో, డైట్, బీఈడీ కళాశాలల అధ్యాపకుల ఖాళీల్లో శాశ్వత నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డీఈవో పోస్టులు, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈవో పోస్టులు, నూతన మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేయాలని కోరారు. 5571 పీఎస్‌హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, బీఈ డీ, డీఈడీ అర్హతలున్న ఎస్‌జీటీలందరికీ సీనియార్టీ ప్రకారం పీఎస్‌హెచ్ఎం ప్రమోష న్ అవకాశం కల్పించాలన్నారు. గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల్లోని పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు నూతన పోస్టులు మంజూరు చేయాలన్నారు.

మోడల్ స్కూళ్లు, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, మోడల్ స్కూల్, గురుకుల, ఎయిడెడ్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, పీఆర్‌సీ నివేదికను వెంటనే తెప్పించుకుని 1.07.2023 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో-317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యా యులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా యేటా వేసవిలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు చక్రపాణి, ప్రధాన కార్యదర్శి రాజవేణు, ఎస్సీఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్, నాయకులు కుమార్, ప్రకాశ్, కిరణ్ కుమార్, సురేశ్, చిలుక, శిల్ప, సీఆర్‌పీలు నారాయణ, స్వామి, రాజేశ్, కేజీబీవీ టీచర్లు సూర్యకళ, సునీత పాల్గొన్నారు.



## రాఖీ కౌంటర్ ప్రారంభం

**ఆదిలాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదిలాబాద్ ఆర్టీసీ రీజియన్ లోని అన్ని కార్గో కౌంటర్ల ద్వారా రాఖీలు పంపవచ్చని డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ఆమె స్పెషల్ రాఖీ కౌంటర్‌ను ప్రారంభించారు. రాఖీలతో పాటు స్వీట్లు కూడా పంపవచ్చన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ కార్గో ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆమె కోరారు.

## పీఆర్టీయుటీఎస్ సభ్యత్వ నమోదు



**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
పీఆర్టీయుటీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్బన్ అధ్యక్షులు బల్సగజ్జారం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వాన్ని తీసుకొని సంఘం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అరవింద్, మంగిలాల్, శైలజ ఉన్నారు.

## వీధుల్లో దోమల నివారణ స్ప్రే

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్‌లోని మౌలానా ఆజాద్ నగర్, ఈద్గాం, విద్యానగర్, ఆదర్శనగర్లో మంగళవారం రాత్రి దోమల నివారణ స్ప్రే చేపట్టారు. మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్, జవాన్ శేఖర్‌ల పర్యవేక్షణలో ఫాగింగ్ చేశారు. జనావాసాల మధ్య పారిశుద్ధ్య విషయమై ఇలాంటి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. వర్షపు నీరు ఆయ కూడళ్ళల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.





## అల్లుడిని చంపిన అత్త

ముథోల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లా ముథోల్ మండలం తెల్ల తరోడా గ్రామంలో అత్త అల్లుడిని చంపిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ నజీమ్ (45) మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా హిమాయత్ నగర్ నుండి ఇటుక బట్టి పని కోసం వచ్చి, ముథోల్ మండలం తెల్లతరోడా గ్రామంలో స్థిరపడ్డారు. వర్షాకాలం నేపథ్యంలో ఇటుక బట్టీలలో పని లేకపోవడంతో షేక్ నజీమ్ భార్య తమ పిల్లల్ని తీసుకొని వేరే గ్రామానికి పని కోసం వెళ్ళింది. ఇంట్లో షేక్ నజీమ్, అత్త రహీమున్నీసాతో తరోడాలోనే వుండగా.. ప్రతిరోజు మద్యం తాగొచ్చి, నజీమ్ అత్త రహీమున్నిసాతో గొడవపడగా.. ఈ క్రమంలోనే అత్త అల్లుడిపై కట్టెతో దాడి చేసిందని తెలిపారు. షేక్ నజీం (45) అక్కడికక్కడే చనిపోగా.. బాడీని మంగళవారం పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. నజీమ్ భార్య తన తల్లి పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం రహీమున్నీసాని ముథోల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడు నజీమ్ కి నలుగురు కూతుళ్ళ, ఒక కొడుకు ఉన్నారు.

## ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు

తాంసి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)
తాంసి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు కీర్తిరాజ గీతేష్ పై పోక్సో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. బాలికల పట్ల అస భ్యకరంగా టచ్ చేశాడన్న ఫిర్యాదుతో పాఠశాలలో విచారణ జరిపారు. ఉపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణలు వాస్తవమని తేలడంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

## దాడి చేసిన నిందితుడి అరెస్టు



రామకృష్ణాపూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)
ఈనెల మూడున రామకృష్ణాపూర్ మండలం గద్దె రాగడి సమీపంలో ట్రాక్టర్ డ్రైవర్ హరీష్ పై వంగ శ్రీధర్, కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతిలు దాడి చేసినట్టు మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రధాన నిందితుడైన వంగ శ్రీధర్ ను అరెస్టు చేసినట్లు సిఐ పేర్కొన్నారు. మద్యం ఇప్పించాలని హరీష్ ను కోరగా నిరాకరించడంతో వారు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. మహేందర్, తిరుపతి ల కోసం గాలిస్తున్నామన్నారు.

## మనస్థాపంతో ఆత్మహత్య

కాజ్‌నగర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)



కాగజ్‌నగర్ కాపువాడకు చెందిన మహమ్మద్ షబ్బీర్ (52) మద్యం వ్యసనంతో భార్య పిల్లలతో తరచూ గొడవపడుతూ మనోవేదనకు లోన య్యాడు. మంగళవారం ఉదయం బెల్లంపల్లి-బల్లార్షా మధ్య వెళ్తున్న గూడ్స్ రైలు బండికి పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసును రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ దర్యాప్తు చేసి, శవపరీక్ష అనం త రం మృతదేహాన్నిభార్య అఫసర్ బేగంకు అప్పగించారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు

**మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎల్ఈడీ స్క్రీన్‌లలో వీక్షించిన నాయకులు, కార్యకర్తలు**
**జోష్ నింపిన మాజీ మంత్రి ప్రసంగం**
**కేసులకు భయపడేది లేదన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు**





మంచిర్యాల, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)
కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడం వల్ల ప్రపంచస్థాయిలో తెలంగాణకు గుర్తింపు వచ్చిందని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు స్పష్టం చేశారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్, వచ్చిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చ డానికి అహోరాత్రులు కష్టపడి పనిచేశారని గుర్తు చేశారు. ఎడారిగా మారిన తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి ఉమ్మడి పది జిల్లాలకు సాగునీరు అందించడానికి కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని, తక్కువ సమయంలోనే అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కేసీఆర్ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రపంచం దృష్టిని తెలంగాణ వైపుకు ఆకర్షించేలా చేశారని కొనియాడారు.బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులు, అమలు చేసిన రైతు సంక్షేమ పథకాలతో తెలంగాణ వ్యవసాయరంగం దేశంలోనే అగ్రస్థానానికి చేరిందన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాన్ని తిప్పికొడుతాం..**

దేశ చరిత్రలోనే అతి తక్కువ కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచా రాన్ని తిప్పికొడుతామని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రికార్డు స్థాయిలో పంటలు పండాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్ నీటిని వాడుకుంటూనే విష ప్రచారం మొదలు పెట్టిందని ధ్వజమెత్తారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని, కమీషన్లు తీసుకున్నారని ఆధారాలు లేని ఆరోపణలు చేస్తుందన్నా రు. విచారణ పేరుతో కొన్ని నెలల పాటు డ్రామాలు మొదలుపెట్టి, కమిషన్ నివేదిక పేరుతో కొత్త డ్రామాలకు తెరలేపిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఒక్క రూపా యి కూడా అవినీతి జరగలేదని, రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా కేసీఆర్ పనిచేశారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో వ్యవసాయానికి నీరు అందక రైతులు గోస పడుతున్నారని వివరించారు. ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి, మంత్రులకు ఏమాత్రం అవగాహన లేదన్నారు. నీరులేక ఎండిన గోదావరి ఘోషిస్తుందన్నారు. మత్స్యకారులకు చేపల వేట లేక ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు నీరు సక్రమంగా అందడంలేదని, దీంతో తెలంగాణకు పరిశ్రమలు రావడం తగ్గుముఖం పట్టాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నివేదిక డ్రామాలు ఆపి, వెంటనే ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీ రందించాలని డిమాండ్ చేశారు. ఆయాచోట్ల నాయకులు డాక్టర్ రాజారమేష్, అక్కూరి సుబ్బయ్య, గాదె సత్యం, నల్మాస్ కాంతయ్య, అత్తి సరోజ, వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, పల్లె భూమేశ్, మేరుగు పవన్‌కుమార్, గోగుల రవీందర్‌రెడ్డి, గర్రె రామస్వామి, జక్కుల రాజేశం, హైమద్, పానుగంటి సత్తయ్య, జక్కుల కుమార్, పెరుమాళ్ల జనార్ధన్, దగ్గుల మధు, కాటం రాజు, మేడం తిరుపతి, సంపత్‌కుమార్, అల్ల కొండ రవిగౌడ్, ఆసిఫాబాద్ పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్, మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జాబరి రవీందర్, లకెనాయక, శ్రీధర్,భీమేశ్, హైమద్‌నిసార్, అన్సార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ
# గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మంచిర్యాల, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాం చందర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా లవ్యతిరేకతను మూటగట్టుకుం దని బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్ర త్యామ్నాయంగా బీజేపీని ఎన్నికల్లో గెలిపించుకునేందుకు ఆసక్తితో ఉన్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పు రోగమిస్తుందని దానికి పదకొండేళ్లలో 12లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి జాతీయ రహదారులను, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే అన్నారు. జిల్లాలో స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని తద్వారా రాష్ట్రంలో 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీ జేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య, మాజీ ఎంపీ వెం కటేష్‌నేత, పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజుకుమార్, పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు డీఆర్డీఏ పీడీ కిషన్

జన్నారం, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)
ఉపాధి హామీ పథకం 15వ విడతకు సంబంధించిన సామాజిక తనిఖీ మంగళవారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీఏ పీడీ కిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 2024 జనవరి నుంచి 2025 మార్చి వరకు చేసిన ఉపాధి హామీ పనులకు సంబంధించి గత ఐదు రోజుల నుంచి తనిఖీ బృందం మండలంలోని 29 గ్రామపంచాయతీలో కూలీలను నేరుగా కలిసి వారికి అందిన వేతనాలను పరిశీ లించి ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులను పరిశీలించి ప్రజావేదికల వెల్లడించారు. 442 రకాల పనులను చేపట్టి నట్లు తెలిపారు. ఇందులో కూలీల వేతనాల కోసం రూ.7,29,98,148 చెల్లించగా మెటీరియల్ పేమెంట్ కింద రూ.1,17,24,629 ఖర్చు చేశారని మొత్తం రూ.8,47, 22,777 ఖర్చు చేసినట్లు ఎస్ఆర్పీలు రవి, సాయి తెలిపారు. అదేవిధంగా 195 పీఆర్ వర్క్ తోపాటు సీసీ రోడ్లు పనులు చే పట్టడం జరిగిందని, ఇందులో కూలీల వేతనాలకు రూ. 64,976 చెల్లించగా మెటీరియల్ పేమెంటు రూ. 5,58,86, 462 ఖర్చు చేయడం జరిగిం దని తెలిపారు. వీటికి మొత్తం రూ.5,59,51,438 ఖర్చు పెట్టడం జరిగిందని సభలో తెలి పారు. మండలంలోని లింగాయపల్లె, మురిమడుగు బాదం పల్లి, లోతొర్రె, ధర్మారం, మొర్రిగూడ, చింతగూడ, ఇందన్‌పల్లి, రోటిగూడ, తిమ్మాపూర్, హస్టల్ తండాల మొత్తం 11 గ్రామాల్లో రూ.13వేల వరకు అక్రమాలు జరగాయని సభ లో తెలిపారు. రేండ్లగూడ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, పాత షెడ్లకు బిల్లులు చెల్లించారని ఆయనపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పీడీకి ఫిర్యాదు చేశారు. డీఆర్డీఏ పీడీ కిషన్ మాట్లాడుతూ 11 గ్రామ పంచాయతీలో రూ.13వేలు అక్రమాలు జరిగి నట్లు గుర్తిం చడం జరిగిందని, వీటిని అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేయాలని ఈజీఎస్ అధికారులను ఆదేశించారు.



## పేదల సంక్షేమానికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఖానాపూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)
పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా అన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీ 12వ వార్డు సుభాష్ నగర్‌లో మంగళవారం నూతన రేషన్ కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు సేలం ఖాన్, వార్డు ఆఫీసర్ సంతోష్, ఆర్పీ నారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత



కాసిపేట, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)
కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల రాంపూర్ ఐటీడీఏ పాఠశాల విద్యార్థులకు మంగళవారం మాదిగ హక్కుల దండోరా సంఘం కాసిపేట మండల అధ్యక్షులు అటకపురం రమేష్ ఆధ్వర్యంలో పలకలు, స్కూల్ బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్ళతోపాటు ముగ్గురు విద్యార్థులకు పాదరక్షలు అందజేశారు. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆధ్వర్యంలో గిరిజన వసతి గృహాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తమ వంతుగా సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.



## రివ్యూల పై నిప్పులు చెరిగిన మృణాల్

ఈ మధ్య ఇండస్ట్రీలో రివ్యూలా ట్రెండ్ బాగా పెరిగిపోయింది. అలా సినిమా విడుదలవగానే ఇలా సోషల్ మీడియాలో రివ్యూలు పోస్ట్ చేస్తున్నారు యూట్యూబర్లు, ఇన్ ఫ్లుఎంసెర్స్! చెప్పాలంటే చాలా మంది ఆడియన్స్ ఈ రివ్యూలు చూసే సినిమాలకు వెళ్తున్నారు. ఈ రివ్యూలు సినిమా లైఫ్, థియేట్రికల్ రన్ పై ప్రభావం చూపుతుందని ఇప్పటికే హీరోలు, నిర్మాతలు మండిపడుతున్నారు. సినిమా చూసి రివ్యూ చెప్తే బాగుంటుంది, కానీ కొందరు చూడకుండానే సినిమాను జడ్జ్ చేస్తూ ప్రేక్షకులను తప్పదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా సినిమా రివ్యూలను విమర్శించింది. అయితే ఇటీవలే అజయ్ దేవగన్-మృణాల్ జంటగా నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' థియేటర్స్ లో విడుదలవగా మిశ్రమ స్పందన సొంతం చేసుకుంది. ఈ క్రమంలో తాజాగా ఆమె తన ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఫ్యాన్స్ తో చిట్ చాట్ నిర్వహించింది. ఇందులో ఒక అభిమానిని.. నెగిటివ్ రివ్యూలా కారణంగా నేను 'సన్ ఆఫ్ సర్దార్ 2' మూవీ చూడలేదని చెప్పాడు. దీనికి మృణాల్.. చాలా రివ్యూలు తప్పదారి పట్టించేవిగా ఉంటాయని.. అందుకే రివ్యూలు కాకుండా సినిమా చూసి మీరే ఒక నిర్ణయానికి రావాలి అంటూ సినిమా రివ్యూలను విమర్శించింది. ఇదిలా ఉంటే 'సన్ ఆఫ్ సర్దార్ 2' మూవీ బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఆగస్టు 1న విడుదలైన ఈ చిత్రం తొలిరోజు రూ.7.25 ఓపెనింగ్ సాధించింది. ఆ తర్వాత శని, ఆదివారాల్లో రూ.8.25 కోట్లు, రూ.9.25 కోట్లు వసూలు చేసింది. మొత్తం మూడు రోజుల్లో ఈ సినిమా రూ.24.75 కోట్లు రాబట్టినట్లు నివేదికలు చెబుతున్నాయి. స్టార్ కాస్ట్, భారీ బడ్జెట్ ఫిల్మ్ అయినప్పటికీ రోజువారీ వసూళ్ళలో ఒక్క రోజు కూడా డబుల్ డిజిట్స్ నమోదు చేయలేకపోయింది. 2012లో 'సన్ ఆఫ్ సర్దార్' సినిమా సీక్వెల్ గా ఈ చిత్రం రూపొందింది. ఇందులో రవి కిషన్, నీరూ బజ్వా, దీపక్ డోబ్రియాల్, కుబ్రా సైత్, చంకీ పాండే, శరత్ సక్సేనా తదితరులు కీలక పాత్రలో పోషించారు. కామెడీ ఎంటర్ టైనర్ గా వచ్చిన ఈ సినిమాను విజయ్ కుమార్ అరోరా తెరకెక్కించారు.



## అడివి శేష్ 'G2' రిలీజ్ డేట్ ఖరారు..

అడివి శేష్ నటించిన 'గూఢచారి' చిత్రం గతంలో ఎంతటి బ్లాక్ బస్టర్ హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బాక్సాఫీసు వద్ద భారీగా కలెక్షన్ల వర్షం కురిపించింది. శోభిత ధూళిపాల, సుప్రియ యార్లగడ్డ, ప్రకాష్ రాజ్ లాంటి ప్రముఖ నటుల అద్భుతమైన నటనతో ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. శశి కిరణ్ తిక్క దర్శకత్వం వహించిన ఈ సినిమా అభిమానులను, సినీ ప్రియులను అట్రాక్ట్ చేసింది. దీనికి తోడు అడివి శేష్ అందించిన కథ, స్క్రీన్‌ప్లే సినిమాకు మరింత బలాన్ని చేకూర్చాయి. గూఢచారి చిత్రానికి వచ్చిన టాక్ చాలా సానుకూలంగా ఉంది. ఈ సినిమా ఒక అద్భుతమైన స్పై థ్రిల్లర్‌గా అందరి నుంచి ప్రశంసలు అందుకుంది. హాలీవుడ్ స్థాయి యాక్షన్ సన్నివేశాలు, ఊహించని ట్విస్టులు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సినిమా నిర్మాణ విలువలు, సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ కూడా ప్రేక్షకులను మెప్పించాయి. బాక్సాఫీస్ వద్ద కూడా ఈ సినిమా మంచి వసూళ్లను రాబట్టి, విజయవంతమైన చిత్రంగా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమాకి సీక్వెల్‌గా 'G2' పేరుతో మరొక కొత్త ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి సినిమాలో లాగే ఈ సినిమాలో కూడా అడివి శేష్ ప్రధాన పాత్రలో నటిస్తూ, కథను అందించారు. ఈ సారి ఈ సీక్వెల్ చిత్రానికి దర్శకుడు మారాడు. 'మేజర్' చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగానేడి.. ఇప్పుడు 'G2' సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాలో ప్రధాన హీరోయిన్‌గా వామికా గబ్బి నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్‌గా కనిపించబోతున్నాడు. అలాగే ఫస్ట్ పార్ట్‌లో నటించిన సుప్రియ యార్లగడ్డ, శోభిత ధూళిపాల, మధు శాలిని వంటి నటీనటులు ఈ సీక్వెల్‌లో కూడా కొనసాగుతున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , AK ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సుమారు రూ.100 కోట్లతో బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. తాజాగా నటుడు అడివి శేష్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ, సరికొత్త ఫస్ట్ లుక్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సినిమా 2026 మే 1న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. ఈ స్పై థ్రిల్లర్ తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుందని వెల్లడించారు. దీంతో అభిమానులు, ప్రేక్షకులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. 'గూఢచారి' తర్వాత అంతర్జాతీయ స్థాయి యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న 'G2' కోసం అడివి శేష్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా ఈ చిత్రం 6 దేశాల్లో.. 23 సెట్లలో.. 150 రోజులకు పైగా షూటింగ్ జరిగిందని అడివిశేష్ తెలిపారు.



## జీన్స్ లో పిచ్చెక్కిస్తున్న ఆశు రెడ్డి

బుల్లితెర బ్యూటీ ఆశు రెడ్డి తాజాగా థోర్న్ జీన్స్ లో షేర్ చేసిన ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది. థోర్న్ జీన్స్, షర్ట్ లో కుర్రాళ్ల గుండె దడ పెంచేసింది. జూనియర్ సమంతగా సోషల్ మీడియాలో ఫుల్ క్రేజ్ దక్కించుకుంది బ్యూటీ ఆశు రెడ్డి. ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో తరచూ తన లేటెస్ట్ ఫొటోలు, వీడియో చేస్తూ సందడి చేస్తుంది. తాజాగా థోర్న్ జీన్స్ లో ఈ బ్యూటీ గ్లామర్ షో నెట్టింట వైరల్ అవుతోంది. థోర్న్ జీన్స్, షర్ట్ లో కుర్రాళ్ల గుండె దడ పెంచేసింది. ఈ పిక్స్ షేర్ చేసిన క్షణాల్లోనే లక్షల్లో లైక్స్ వచ్చాయి. లేటెస్ట్ మోడల్ ktm ముందు నిలబడి ఫొటోలకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది ఈ ముద్దుగుమ్మ. సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ గా పేరు తెచ్చుకున్న ఆశు.. బిగ్ బాస్ సీజన్ 3 కంటెస్టెంట్ గా ఎంట్రీ ఇచ్చింది. బిగ్ బాస్ తర్వాత ఈమె క్రేజ్ మరింత పెరిగింది. పలు టీవీ షోలు, ఈవెంట్స్ హోస్ట్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంది. ఇటీవలే అమెరికాలో జరిగిన 'నాట్స్' ఈవెంట్ లో హోస్ట్ గా సందడి చేసింది. అప్పట్లో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మతో ఈ ముద్దుగుమ్మ చేసిన హాట్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిన విషయం తెలిసిందే. ఆ ఇంటర్వ్యూ తర్వాత ఆశు పై విమర్శలు కూడా బాగానే వచ్చాయి. అమెరికాలో చదువు పూర్తి చేసుకొని వచ్చిన ఆశు.. ఇక్కడే నటిగా సెటిల్ అయిపోయింది. రీసెంట్ గా 'యేవం' సినిమాలో తన బోల్డ్ క్యారెక్టర్ తో మెస్మరైజ్ చేసింది.



## వేటగాళ్ల కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు

# వన్యప్రాణులను వేటగాళ్లపై ప్రత్యేక నిఘా

- వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు
- జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో స్పెషల్ డ్రైవ్
- ఏకకాలంలో 10 బృందాలతో తనిఖీలు
- నలుగురు వన్యప్రాణుల వేటగాళ్లపై కేసు నమోదు
- జింకతల, కొమ్ములు, వేట సామగ్రి స్వాధీనం..
- వివరాలను వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
వన్యప్రాణులను వేటాడి సంహరించే వేటగాళ్లపై ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక నిఘా పెట్టారు.. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో 10 బృందాలతో తనిఖీలు నిర్వహించారు. వన్యప్రాణుల వేటాడి వాటి మాంసంతో పాటు ఇతర భాగాలను విక్రయిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వేటగాళ్లపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టగా నిందితుల వద్ద నుండి ఒక డబుల్ బోర్‌గన్, ఒక ఎయిర్ గన్, జింక కొమ్ములతో కూడిన తల, రెండు జింక కొమ్ములు, కత్తులు, టార్చ్ లైట్‌లు, వేట సామగ్రి వైర్లు, బరిసెలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో పోలీసు బృందాలు 10 చోట్ల తనిఖీలు నిర్వహించగా అదిలాబాద్, మావల, వంశీ మండలం గోట్కూరిలో నిందితులు విచారణలో తేలిందని వారిపై కేసులు నమోదు చేశారు. ఆదిలాబాద్ వన్ టౌన్ పజేశా మహల్‌కు చెందిన షోయబ్ అఫ్జల్, మావల మండలం వాగాపూర్ కు చెందిన ఆత్రం మారుతి, ఆత్రం భీమ్రావు, గోట్కూరి గ్రామానికి చెందిన షేక్ షరీఫ్ వేటగాళ్లపై కేసులో నమోదు చేశామన్నారు. వారి వద్ద నుండిఒక డబుల్ బోర్ గన్, ఒక కొమ్ములతో కూడిన జింక తల,రెండు జింక కొమ్ముల ముక్కలు, వేటకు ఉపయోగించే సామాగ్రి, టార్గెట్ పేపర్స్, కత్తులు, టార్చ్ లైట్, మఫ్లర్, జాకెట్స్, షూస్, బ్యాగ్స్, 50 మీటర్ల జె వైరు, ఎయిర్ గన్స్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన వన్ టౌన్, మావల, తాంసి పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, మావల సీఐ కర్రె స్వామి, ఎస్సై సాక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి

# ప్రతిరూపమే రాఖీ పౌర్ణమి

**ఖానాపూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతి రూపమే రాఖీ పౌర్ణమి అని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ అన్నారు. రాఖీ పౌర్ణమి రానున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఖానాపూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు రాఖీలు కట్టారు. ప్రజలు రాఖీ పౌర్ణమి ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ కెనాల్‌కు నీటిని విడుదల చేయాలి

**నిర్మల్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలోని సోన్ లక్ష్మణ్ చందా మామడ మండలాలకు సాగునీరు అందించే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సరస్వతీ కెనాల్‌కు నీటిని విడుదల చేయించాలని రైతులు మంగళవారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుకు వినతి పత్రం అందజేశారు. సరస్వతి కెనాల్ కింద వరి సాగు చేసే రైతులకు నీరు విడుదల చేస్తే ప్రయోజనంగా ఉంటుందని వారు వివరించారు. ప్రాజెక్టులో నీరు ఉన్నందున నేటి విడుదల చేయించాలని వారు కోరగా ఉన్నతాధికారులను సంప్రదించి నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటారని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల రైతులు నాయకులు పాల్గొన్నారు.



# ఉరేసుకొని యువతి బలవన్మరణం

**ఆదిలాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లో మౌనిక అనే యువతి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన వెలుగు చూసింది. స్థానికుల వివరాల ప్రకారం, ఉట్నూర్ కు చెందిన ఆమె ఆదిలాబాద్ లోని ఫుట్వేర్ దుకాణంలో ఉద్యోగం చేస్తూ భుక్తాపూర్ లో అద్దె గదిలో నివాసం ఉంటోంది. కాగా మంగళవారం విధులు నిర్వహించిన అనంతరం గదికి వచ్చి ఉరేసుకుంది. ఇరుగుపొరుగు వారు గమనించగా విషయం బయటకు వచ్చింది. మృతదేహాన్ని రిమ్స్ కు తరలించగా మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.



## గిరిజన విద్యార్థినికి

# హెచ్‌సీయూలో సీటు

**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలంలోని బూర్గుడ గ్రామ శివారులో ఉన్న గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో ఇటీవల ఎంపీసీఎస్ పూర్తి చేసుకున్న గిరిజన విద్యార్థిని అనసూయ హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ గణిత విభాగంలో సీటు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శారద తెలిపారు. పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరచి సీటును దక్కించుకున్నట్లు తెలిపారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుజాత, కళాశాల సిబ్బంది అభినందించారు

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**మందమర్రి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందుగులపేట ఫ్లైఓవర్ వంతెన పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కూనారపు వంశీ (32) మృతి చెందాడు. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా డోర్నకల్ కు చెందిన కునారపు వంశీ తన అత్తమ్మ ఊరైన ఐబి తాండూర్‌కు తన ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో సోమవారం రాత్రి పట్టణంలోని మేడారం ఫ్లైఓవర్ వంతెనపై తన ద్విచక్ర వాహనాన్నీ పక్కకు ఆపి ఉండగా, మంచిర్యాల వైపు అతివేగంగా వెళ్తున్న లారీని డ్రైవర్, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీ కొట్టగా బాధితునికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతునికి భార్యతో పాటు ఐదు నెలల బాబు ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.

# విజృంభిస్తున్న.. విష జ్వరాలు

- వైరల్ ఫీవర్, టైఫాయిడ్, డెంగ్యూ సతమతం
- మంచిర్యాల జిల్లాలో డెంగీ ఫియర్
- ఆస్పత్రులకు పరుగులు తీస్తున్న ప్రజలు



**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
మంచిర్యాల జిల్లాలో డెంగీ ఫీవర్ భయపడుతున్నది. పట్టణాలు, పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి దోమలు విజృంభిస్తుండగా, రోజు రోజుకూ కేసుల సంఖ్య పెరుగుతున్నది. ఇప్పటి వరకు టీహబ్‌లో2 వేలకుపైగా పరీక్షలు నిర్వహించగా, 25 పాజిటివ్ కేసులు వచ్చినట్లు తేలింది. డెంగీ వచ్చిన వారంతా ప్రైవేట్ హాస్పిటళ్లకు పరుగులు పెడుతుండగా, యజమానులు ఇదే అదనుగా భావించి రూ. లక్షలు దండుకుంటున్నట్లు తెలుస్తున్నది. నిన్నమొన్నటి వరకు ప్రతి రోజూ ప్రభుత్వ దవాఖానకు 400 మంది ఓపీ పేషెంట్లు రాగా, ప్రస్తుతంవెయ్యికిపైగా పెరగడం ఆందోళనకు గురిచేస్తున్నది.

**25కు పాజిటివ్ కేసులు..**
ఈ యేడాది ఇప్పటి వరకు 25 మందికి డెంగీ జ్వరం వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో మంచిర్యాల మండలం జన్నారం 2, తాళ్లపేట 2, దండెపల్లి 3, వెంకట్రావుపేట 2, మందమర్రి 2, పాత మంచిర్యాల 1, చెన్నూర్ మండలానికి సంబంధించి అంగరాజ్‌పల్లి 1, బెల్లంపల్లి మండలంలోని భీమిని 1, తాండూర్ 2, తాళ్లగురిజాల 4, షంశీర్‌నగర్ 5 కేసులు నమోదయ్యాయి. మలేరియాకు సంబంధించి 2 కేసులు నమోదయ్యాయి.

**విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు**
ఓ వైపు డింగీ టెన్సన్ పెడుతుంటే.. మరోవైపు సీజనల్ వ్యాధులు విజృంభిస్తూ ఆందోళనకు గురిచేస్తున్నాయి. పల్లెలు, పట్టణాల్లో జ్వరబాధితులు పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసింది. ఈ బృందంలో జిల్లా మలేరియా నియంత్రణ అధికారి, మలేరియా నియంత్రణ సహాయ అధికారి, ముగ్గురు సబ్ యూనిట్ ఆఫీసర్లు ఉన్నారు. వీరు ఎప్పటికప్పుడు సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేస్తున్నారు. ప్రస్తుతం కేసులు నమోదైన చోట జ్వర సర్వేలు నిర్వహిస్తున్నారు. కేసులు వచ్చిన చోట్ల చుట్టుపకల ఇండ్లను కూడా పూర్తిగా పరీక్షిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల ఇండ్లలో జర్వ సర్వే చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అందులో జలుగు, జ్వరం, దగ్గు, ఒళ్లునొప్పులు, ఇతర సీజనల్ వ్యాధులు, జ్వరాలు ఉన్నట్లు తెలింది. తీవ్ర జ్వరం ఉన్న వారిని ప్రభుత్వ హాస్పిటల్, పీహెచ్‌సీలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అక్కడే మందులను అందజేస్తున్నారు.

**బ్రీడింగ్ చెక్కర్స్‌తో సర్వే..**
పట్టణాలు, పల్లెల్లో జ్వర బాధితులను గుర్తించడానికి ప్రత్యేకంగా బ్రీడింగ్ చక్కర్స్‌తో సర్వే నిర్వహిస్తున్నారు. పదో తరగతి పూర్తి చేసిన 15 మంది విద్యార్థులు, సిబ్బంది ప్రతి రోజూ 100 ఇండ్లలో సర్వే చేస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జ్వర అనుమానితులున్నెట్లైతే అధికారులకు సమాచారం ఇస్తున్నారు.

**ప్లేట్‌లెట్స్ తగ్గితే డెంగీ అని నిర్ధారించుకోవద్దు...**
రక్తపరీక్ష చేసుకున్నప్పుడు ప్లేట్‌లెట్స్ తగ్గితే డెంగీ జ్వరం వచ్చినట్లు నిర్ధారించుకోవద్దు. టైఫాయిడ్, టీబీ, ఇతర వైరల్ ఫీవర్‌లో కూడా ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. ర్యాపిడ్ టెస్ట్ చేసుకున్న తర్వాత డెంగీ అనుమానమున్నట్లు తెలితే శాంపిళ్లు సేకరించి టీ హబ్‌కు పంపిస్తాం. ఎలీజా టెస్ట్ చేసిన తర్వాత అందులో పాజిటివ్ వస్తేనే డెంగీ వచ్చినట్లు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యశిబిరాలు నిర్వమిస్తున్నాం. దవాఖానాల్లో మలేరియా, డెంగీ కిట్స్ అందుబాటులో ఉన్నాయి.

**–డా.అనిత, జిల్లా ఉప వైద్యాధికారిణి**

# గిరిజనులు వర్సెస్ అటవీ అధికారులు



**న్యాయం చేయాలని డిమాండ్**
**పోడుభూముల్లో సాగు చేసిన మక్కను తొలగించడంపై అడవిబిడ్డల ఆగ్రహం**

**దండేపల్లి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
లింగాపూర్ అటవీ బీట్‌లో గిరిజనులు గతంలో చెట్ల పొదలు తొలిగించి మక్క పంట వేయగా, మంగళవారం అక్కడికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు వాటిని తొలగించారు. దీంతో అడవిబిడ్డలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్ఐ తహసినొద్దీన్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. గిరిజనులకు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా వారు వినిపించుకోలేదు. జన్నారం డీఎఫ్‌వో రామ్మోహన్ అక్కడికి చేరుకొని పోడు భూముల్లో మొక్కలు నాటినా, వన్యప్రాణులకు హాని కలిగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, పోడు భూముల్లో వేసిన పంటను నాశనం చేశారని, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని గిరిజనులు డిమాండ్ చేశారు. ఎంతో కష్టపడి సాగు చేసిన మొక్కను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించిన కలెక్టర్

**పీహెచ్‌సీ, పీఏసీఎస్ సెంటర్ల తనిఖీ**
**రైతులు ఈపూ మిషన్ ద్వారానే యూరియా తీసుకోవాలి..**
**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**తాంసి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
గత కొన్ని రోజులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేస్తూ హడలెత్తిస్తున్నారు. ఏ రోజు ఏ మండలంలో కలెక్టర్ పర్యటిస్తారోనని అధికారులు ఆందోళన చెందుతున్నారు. తాజా గా మంగళవారం తాంసి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవలు అందిస్తున్న తీరుపై అరా తీశారు. అన్ని వార్డులను కలియతిరుగుతూ పరిశీలించారు. ఎఎన్‌సీ రిజిష్టర్‌ను పరిశీలిస్తూ ముడు విడతలుగా తీసుకోవలసిన డోస్‌ల పై ఆరా తీస్తూ, రిజిష్టర్‌లో సక్రమంగా నమో దు చేయాలన్నారు. అలాగే బెడ్స్‌పై ఉన్న బెడ్ షీట్ ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారు అని అడిగి తెలుసుకొని, ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. హాజరు రిజిష్టర్ పరిశీలించి, గైర్హాజైన వారి గురించి వివరాలు సేకరించాలని డాక్టర్ శ్యామ్‌ను ఫోన్‌లో ఆదేశించారు. అదేవిధంగా పిఎసిఎస్ సెంటర్‌ను తనిఖీ చేసి, యూరియా ఎంత స్టాక్ ఉంది, రైతుకు ఈ పాస్ మిషన్ ద్వారా ఎలా సెల్ చేస్తున్నారు అని అరా తీశారు. తాంసితో పాటు భీంపూ ర్ సబ్ సెంటర్ లో స్టాక్ ఎంత ఉంది, నానో యురియాకు సంబందించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వానాకాలం పంటలో ఎక్కువగా పత్తి పంటను వేయడం జరిగిందనీ, 4 లక్షల 50 వేల ఎకరాల పత్తి సాగు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 30, నుండి 40 టన్నుల యూరియా అవసరం పడుతుంద ని, ఇప్పటి వరకు 30 వేల టన్నులు అమ్మ డం జరిగిందనీ, ఇంకా 10 వేల టన్నుల యూరియా వచ్చే నెల వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కానీ రైతులు ఎక్కువగా యూరియా వాడకూడదని, సైంటిస్టులు కూ డా చెబుతున్నారన్నారు. నానో యూరియా మంచి ప్రోడక్ట్, ఒకేసారి మొత్తం తీసుకెళ్లవద్దని, యూరియా అన్ని షాపులో అందు బాటులో ఉందని, అవసరం ఉన్నంత మేరకే తీసుకెళ్లాలని సూచించారు. యూరియా మిషన్ ద్వారానే తీసుకోవాలి, మధ్యదళారులను ఆశ్రయించవద్దని ఆన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మీ సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# రహదారి-63 పనుల్లో వేగం పెంచాలి

**చెన్నూర్, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
జాతీయ రహదారి-63 పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కారీని ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి తెలంగా ణలో జరుగుతున్న పలు జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై వివరించారు. జోడువాగు మలుపుల వద్ద ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతోమంది మరణించారని మంత్రికి వివరించినట్లు తెలిపారు. ఈ అంశాలపై గడ్కరీ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే డీపీఆర్ ఆమోదం పనుల మీద స్వయంగా పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.





**జాడి పుష్ప దంపతులు లొంగిపోతే**

# పూర్తి సహకారం అందిస్తాం

**పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బంది ఉండదు**
**దండకారణ్యం వీడి జనంలోకి రావాలి**
**జాడి పుష్ప, వెంకటి కుటుంబ సభ్యులను కలిసిన**
**బెల్లంపల్లి రూరల్ సీఐ హలో హనూక్**

**బెల్లంపల్లి, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
అడవుల్లో ఉండి మావోయిస్టులు సాధించేది ఏమి లేదని బెల్లంపల్లి రూరల్ సీఐ హలో హనూక్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో నుండి మావోయిస్టు పార్టీలో దండకారణంలో పని చేస్తున్న దంపతులు జాడి పుష్ప, జాడి వెంకటి కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జాడి పుష్ప తల్లి ఆవుల మల్లమ్మ, సోదరుడు ఆవుల గంగయ్యతో మాట్లాడారు. మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జాడి పుష్ప, జాడి వెంకటి దంపతులిద్దరూ ఇంటికి తిరిగివచ్చి ప్రభుత్వం ఎదుట లొంగిపోవాలని సూచించారు. వీరిద్దరూ లొంగిపోయి కుటుంబ సభ్యులతో హాయిగా ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. మావోయిస్టులు లొంగి పోవడానికి తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. వీరు లొంగిపోతే పోలీసుల నుండి ఇబ్బంది ఉండదని సీఐ హనూక్ చెప్పారు.



# రవంత్ సర్కారుపై తిరుగుబాటు తప్పదు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు - లక్షెట్టిపేటలో రైతు సమ్మేళన సభ**

**లక్షెట్టిపేట, ఆగస్టు 5 (ప్రభాత సమాచారం)**
రైతుల పండించిన ఎన్నో పంటలకు ఎన్నో సార్లు ఎంఎస్‌పీని పెంచిన ఘనత ప్రధాని నరేం ద్రమోదీకే దక్కుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. లక్షెట్టిపేటలోని ఎస్‌పీఆర్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతి నరేంద్రమోదీ అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద కిసాన్ సమాన్ కింద నెలకు రూ.6వేలు క్రమం తప్పకుండా రైతు ల ఖాతాల్లో ఎప్పటికప్పుడు జమ చేస్తోందన్నారు. వ్యవసాయ సం క్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలి పారు. మొదటి సారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రైతు లకు మాయ మాటలు చెప్పి నట్టేట ముంచిందన్నారు. రైతుల ఆత్మహత్యలు బీఆర్‌ఎస్ పాలనలోనే పెరిగాయన్నారు. ఇక ఇప్పు డున్న కాంగ్రెస్ పార్టీ రైతులను అవసరానికి వినియోగించుకునేందుకు చూస్తుందని స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మొన్నటికి మొన్న రైతులకు రైతు బందు ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి 15వేలు ఇస్తానని రైతు బందు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతులకు కేంద్రం నుంచిపూ ర్తిస్థాయిలో యూరియా వస్తుందని కానీ కేంద్రం పంపించడం లే దని ఆరోపించడం సరికాదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులే బీఆర్‌ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. స్థానిక కరీంనగర్ చౌరస్తాలో గల శ్రీచత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం ఎండ్ల బండ్లతో ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, చిన్న మైల్ అంజిరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘు నాత్, మాజీ ఎంపీ వెంకటేశ్‌నేత, మండల అద్యక్షుడు హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.త